వైద్య సేవల్లో అంగర పిహెచ్‌సికి ప్రథమ స్థానం

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రత్నకుమారి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర పిహెచ్‌సికి ఆరోగ్య సేవలు అందించడంలో జిల్లా స్థాయి ప్రథమ స్థానం లభించింది. జిల్లాకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ పరంగా 46 పిహెచ్‌సిలు, 7 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీ రోజు ప్రజలకు అనేక వైద్య ఆరోగ్యసేవలు అందజేస్తారు. ప్రజలకు మెరుగైన సేవలందించినందుకు ఫిబ్రవరి నెలకు గాను జిల్లాస్థాయిలోఅంగర పిహెచ్‌సికి ప్రథం స్థానం దక్కిందని వైద్యాధికారిణి డాక్టర్ పిఎన్ ఎస్‌డి.రత్న కుమారి తెలిపారు. క్షేత్ర స్థాయి, హెడ్ క్వార్టర్ సిబ్బంది సమిష్టి కృషి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహాయ సహకారం తో ఇది సాధ్యమైందన్నారు.

బెట్టింగ్ దందా షురూ

- ఈ నెల 22 నుంచి ఐపిఎల్ ప్రారంభం
- జిల్లాలో జోరుగా ఐపీఎల్ బెట్టింగ్
- ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పందేలు
- గ్రామీణ ప్రాంతాలకూ పాకిన జూదం

ప్రజాశక్తి - రాజోలు

క్రికెట్.. యువతలో ఈ ఆట అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఇదొక క్రేజ్. నిన్నామొన్నటి వరకు కేవలం ఆడుకోవడానికే పరిమితమైన ఈ ఆట ఇప్పుడు బెట్టింగులకు కేంద్రంగా మారింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) పోటీలు ఈనెల 22న ప్రారంభం కావడంతో బెట్టింగులు జోరందుకున్నాయి. యువతతో పాటు నడివయస్సు వారు సైతం బెట్టింగులకు అలవాటు పడుతున్నారు.ఆన్‌లైన్‌తో పాటు నేరుగా రూ. వేలల్లో బెట్టింగులు వేస్తున్నారు. బెట్టింగుల మాయలో పడి యువత వ్యసనపరులుగా మారుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో అప్పులు చేసి మరీ రూ.వేలల్లో డబ్బులు పెడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. బెట్టింగుల మూలంగా వచ్చే దాని కంటే పోయేదే ఎక్కువ ఉండడంతో అప్పుల పాలవుతున్నారు. ఇంట్లో తెలియకుండా తెలిసిన వాళ్ల దగ్గర అప్పులు చేసి చివరకు నష్టం రావడంతో ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డ సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి

ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా..!

క్రికెట్ బెట్టింగుల కోసం ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా యాప్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్స్‌పై నిఘా ఉండకపోవడంతో బెట్టింగ్‌రాయుళ్లకు అనుకూలంగా మారింది. ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులతో పాటు నిరుద్యోగులు సైతం క్రికెట్ బెట్టింగ్ మాయలో పడిపోతున్నారు. ఇందుకోసం పలు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఇంట్లో నుంచి కదలకుండానే దందాలో దిగు తున్నారు. గతంలో ఎక్కడో హైదరాబాద్‌లోనో, మరే నగరంలోనో ఉన్న బుకీల ద్వారా ఫోన్లో బెట్టింగులు జరిగేవి. దీని వల్ల అప్పట్లో నామమాత్రంగానే యువత ఈ వైపు వెళ్లేవారు. కానీ.. ప్రస్తుతం అనేక యాప్స్ రావడంతో ఎక్కువ సంఖ్యలో యువత, నిరుద్యోగులు బానిసలుగా మారుతున్నారు.

ఫేక్ లొకేషన్‌తో..!

ఆన్‌లైన్ బెట్టింగులు పెరగడంతో ప్రభుత్వం గతంలో పలు యాప్‌లను నిషేధించింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఈ యాప్‌ల వినియోగం ఉండగా ఎపిలో పలు యాప్‌లపై నిషేధం ఉంది. అయినప్పటికీ యువత ఫేక్ లొకేషన్, ఫేక్ పిన్‌కోడ్‌తో నిషేధిత యాప్‌లు ఎపిలో పనిచేసేలా చేస్తున్నారు. ఒక ప్రముఖ బెట్టింగ్ యాప్‌పై మన రాష్ట్రంలో నిషేధం ఉండగా యాప్‌లో రాష్ట్రాన్ని సూచించే చోట యువత ఇతర రాష్ట్రాల పేరు, ఇతర రాష్ట్రాల పిన్‌కోడ్ ఎంటర్ చేసి బెట్టింగ్ కాస్తున్నారు. బెట్టింగులో గెలిస్తే బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయి. కాగా.. బెట్టింగుల ద్వారా వచ్చిన డబ్బుపై బ్యాంకుల్లోనూ నిఘా లేకపోవడంతో బెట్టింగు రాయుళ్లకు మంచి అవకాశంగా మారింది.

గ్రూపులుగా ఏర్పడి..!

జిల్లాలో ఆన్‌లైన్ బెట్టింగులతో పాటు ఆఫ్‌లైన్ బెట్టింగులు కూడా జోరుగా నడుస్తున్నాయి. గతంలో విజయవాడ,విశాఖ్నం వంటి నగరాల్లోనే ఈ తరహా బెట్టింగుల సంస్కృతి ఉండగా ప్రస్తుతం మండల కేంద్రాలు, గ్రామాలకు సైతం పాకింది. యువత, నిరుద్యోగులతా గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్ వేస్తున్నారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభానికి ముందే ఓ చోట సమావేశమై బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఒక్కో మ్యాచ్‌పై రూ.1000 నుంచి రూ. 50 వేల వరకు బెట్టింగ్ కాస్తున్నట్లు సమాచారం. మ్యాచ్ టాస్ వేసినప్పటి నుంచి చివరి బాల్ వరకు బెట్టింగ్ తంతు నడుస్తోంది. ఒక్కో బాల్‌పై, ఒక్కో ఓవర్‌పై, ఏ ఆటగాడు ఎన్ని పరుగులు చేస్తాడన్న దానిపై కూడా బెట్టింగులు నడుస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకేంద్రంతో పాటు ఆయా మండలకేంద్రాల్లో యువత, నిరుద్యోగులు ఒకచోట చేరి ఈ తంతు నడిపిస్తున్నారని సమాచారం.

ఇళ్లలో తెలియకుండా అప్పులు

బెట్టింగులకు బానిసైన యువత ఇంట్లో తెలియకుండానే రూ. లక్షల్లో అప్పులు చేస్తున్నారు. తెలిసిన వారు, తెలియని వారంటూ తేడా లేకుండా అందరి వద్దా అప్పులు చేస్తూ బెట్టింగులకు తగలెడుతున్నారు. చేసిన అప్పులు ఎక్కువై అప్పులు ఇచ్చిన వారు ఇంటి మీదకు రావడంతో బెట్టింగుల బాగోతం బయటపడుతోంది. దీంతో నలుగురికీ తెలిస్తే పరవు పోతుందనే భయంతో తల్లితండ్రులు మూడోకంటికి తెలియకుండా అప్పులు తీర్చేస్తున్నారు. బయట వారి వద్దనే కాకుండా ఆన్‌లైన్ లోన్ యాప్స్‌లోనూ విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆన్‌లైన్ లోన్ యాప్స్ పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి. ఎలాంటి షురిటీ లేకుండా యాప్‌లు లోన్స్ ఇస్తుండడంతో యువత పెద్దమొత్తంలో అప్పులు చేస్తూ తీర్చలేక సతమతమవుతున్నారు.

అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు

బెట్టింగుల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక యువత, నిరుద్యోగులతో పాటు బానిసలైన నడివయస్సు వారు ఆత్మహత్యలకు పాల్పడ్డ సందర్భాలూ ఉన్నాయి. రాజోలు మండలంలో ఐదేళ్ల లో క్రికెట్ బెట్టింగ్‌లో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. గతేడాది రాజోలు మండలంలోని ఓ గ్రామంలో ఓ యువకుడు బెట్టింగ్‌లో నష్టాలు రావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అమలాపురం మండలంలోని ఓ గ్రామంలో గత ఏడాది ఓ యువకుడు సైతం బెట్టింగ్ కాటుకు బలయ్యాడు. బెట్టింగుల వల్ల నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నప్పటికీ పరువు పోతుందనే ఆవేదనతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకు న్నాడని కుటుంబ సభ్యులు చెప్పుకోవాల్సి వస్తోంది.

పట్టుబడితే జైలుకే.. నరేష్ కుమార్ సిఐ రాజోలు

బెట్టింగులకు బానిసలు అవడం మూలంగా యువత పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులను వేధించి మరీ డబ్బులు తెచ్చి బెట్టింగులు పెడుతున్నారు. చట్టరీత్యా ఇది నేరం. క్రికెట్ బెట్టింగులపై సైబర్ క్రైమ్ నుంచే కాకుండా పోలీస్ స్టేషన్ల వారిగా నిఘా పెట్టాం. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులను అప్రమత్తం చేశాం. యువత బెట్టింగ్ పెడుతూ పట్టుబడినా, బెట్టింగ్ పెట్టినట్లు నిరూపణ అయినా జైలుకు వెళ్లాల్సి వస్తుంది.

డ్రెడ్జింగ్ పనుల పరిశీలన

పరిశీలనకు పడవ పై వెళుతున్న కలెక్టర్ మహేష్ కుమార్,అధికారులు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రైతులు ఏటా ఎదుర్కొంటున్న ముంపు సమస్యను తొలగించేందుకు కూనవరం మొగ ప్రాంతంలో యంత్రాలతో డ్రెడ్జింగ్ పనులు చేపట్టినట్టు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఎన్. కొత్తపల్లి పంచాయతీ రాఘవులపేటలోని కూనవరం మేజర్ డ్రెన్‌లో కూనవరం మొగ వద్ద జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులను బుధవారం ఆయన డ్రెన్స్, రెవెన్యూ అధికారులతో పడవపై ప్రయాణించి పరిశీలించారు. ఆరు మండలాలకు చెందిన సుమారు 25 వేల ఎకరాల్లోని ముంపు నీరు ఏటా వర్షాకాలంలో కూనవరం మొగ ద్వారా సముద్రంలోకి దిగుతుంది. మొగ ప్రాంతంలోని డ్రెన్‌లో ఇసుక మేటలు వేయడంతో వరిచేలల్లోని ముంపు నీరు దిగక రైతులు పంట నష్టపోతున్నారు. దీంతో ముంపు సమస్య పరిష్కరించేందుకు రూ.3.5 కోట్ల వ్యయంతో 2.6 కి.మీ మేర యంత్రాలతో డ్రెడ్జింగ్ పనులు చేపట్టారు.ఈ పనులను పరిశీలించిన కలెక్టర్ మహేష్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేసి అధికారులతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. మరో రెండు మూడు నెలల్లో డ్రెడ్జింగ్ పనులు పూర్తయితే రైతులకు ముంపు సమస్య తప్పుతుందన్నారు. అలాగే డ్రెన్‌కు రెండువైపులా ఏటి గట్ల ను పటిష్ట పరిచేందుకు ప్రణాళిక రూపొందించనున్నట్టు తెలిపారు. కలెక్టర్ వెంట డ్రెన్స్ ఇఇ ఎంవివి.కిషోర్, తహశీల్దార్ వివిఎస్. దివాకర్, డ్రెన్స్ ఎఇ కె.సునీత తదితరులు ఉన్నారు.

ఇవిఎం ల భద్రతకు పటిష్ట చర్యలు

ముమ్మిడివరం: ఇవిఎంలు, వివి ప్యాట్ గొడౌన్‌ల భద్రతకు పటిష్టమైన చర్యలు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణం మూడవ అంతస్తు లో భద్రపరిచిన ఇవిఎం మిషన్లు, వివిప్యాట్ గొడౌన్‌లను బుధవారం కలెక్టర్ మహేష్‌కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి సంయుక్తంగా ఎన్నికల సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇవిఎంల రక్షణ మరియు భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల ప్రకారం ప్రతి నెల ఇవిఎం, వివి ప్యాట్ గోదామును తనిఖీ చేసి, పరిశీలించిన అంశాలను ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపించాలని సూచించారు.అదే విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పరిశీలించి నివేదికను పంపిస్తామని జిల్లా రెవిన్యూ అధికారి వెల్లడిం చారు.అనంతరం అగ్నిమాపక అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని, సిసి కెమె రాల దృశ్యాల పని తీరును పరిశీలించారు. ఈ తనిఖీల ప్రక్రియ కార్యక్రమంలో వడ్డీ నాగేశ్వర రావు(కాంగ్రెస్), దొమ్మేటి రమణ కుమార్(టిడిపి), విజయ కుమార్ (సిపిఐ)లతో పాటు స్థానిక తహశీల్దార్ సుబ్బలక్ష్మి, ఎన్నికల విభాగం ఉప తహశీల్దార్ శివరాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్ మోహన్, సాయిరామ్, ఐటి సపోర్టర్ బాబ్జి, అగ్నిమాపక, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా హిందీ పరీక్ష

ప్రజాశక్తి -ముమ్మిడివరం

జిల్లా వ్యాప్తంగా టెన్త్ పరీక్షలలో భాగంగా బుధవారం 110 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని డిఇఒ డాక్టర్ సలీం భాషా తెలిపారు. మొత్తం 18959 మంది విద్యార్థిని, విద్యార్థులకు18861 మంది హాజరుకాగా 98 మంది గైర్హాజరయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్‌జెడి జి నాగమణి 3 పరీక్ష కేంద్రాలను, డిఇఒ డాక్టర్ బాషా 4 పరీక్ష కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్లు ఆరు పరీక్షా కేంద్రాలను, డివైఇఒ ఫణి అయిదు పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ 9 పరీక్ష కేంద్రాలను, ఎంఇఒలు 23 పరీక్ష కేంద్రాలను, జిల్లా స్థాయి అధికారులు 4 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 54 తనిఖీలు చేశారన్నారు. ముమ్మిడివరం మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో హిందీ పరీక్షకు సంబంధించి 753 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 751 మంది హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ తెలిపారు.

విద్యుత్ శాఖ అధికారుల దాడులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

స్థానికంగా ఉన్న ఒక కళ్యాణ మండపంలో విద్యుత్ చౌర్యానికి పాల్పడు తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. కళ్యాణ మండపం యజమానిపై రూ.5 లక్షలపై పడే అపరాధ రుసుము విధించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులు గోప్యంగా ఉంచారు. .

కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకొని 20ఏళ్ళు దాటిందని, నూతన భవనం వెంటనే పునర్నిర్మించాలని కోరుతూ ఎఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు బుధవారం ఆర్‌జెడి సుధారాణికి వినతి పత్రం అందజేశారు. తరువాత వారు మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్స్ రోజు రోజుకీ తగ్గుతూ వస్తున్నాయని, 12 గ్రామాల పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఈ ప్రభుత్వ కళాశాలను కాపాడుకోవాలన్నారు. బీటలు వారిన గోడల మధ్య విద్యార్థులకు రక్షణ లేదన్నారు. కళాశాల నూతన భవనం నిర్మించాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న పిఇటి పోస్ట్ భర్తీ చేసి ఆటస్థలం అభివృద్ధి చేయాలన్నారు. కళాశాల సరిహద్దులు సర్వే చేయించి కబ్జా దారులు నుండి కాపాడి చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, రవికుమార్ పాల్గొన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న మాల సంఘాల నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయంపై జిల్లా మాల సంఘాల ఐక్యవేదిక నాయకులు నిరసన తెలిపారు.

అమలాపురం: దళితులపై కక్షగట్టి రాజ్యాంగ విరుద్ధంగా ఎస్‌సిలలో ఒక వర్గానికి లబ్ధి చేకూర్చే విధంగా అడ్డగోలుగా ఎస్‌సిల వర్గీకరణ చేయడానికి సిఎం చంద్రబాబు కుతూహలం పడుతున్నారని దీనికి వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా దశలవారి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామనిఅంబేద్కర్ కోనసీమ జిల్లా మాల సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు .బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో 22 మండలాల మాల ముఖ్య నాయకులు విలేకరుల సమావేశాన్ని జంగా బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం వద్ద ధర్నా చేసి మాలల పంతం చంద్రబాబు అంతం ఎస్‌సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అంటూ నినాదాలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఒకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకపక్షంగా ఆమోదించాలని చూస్తే మాలలంతా చలో అసెంబ్లీకి పిలుపునిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో మాల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసుక పట్ల రఘుబాబు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ మాజీ ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, గెడ్డం సురేష్ బాబు, పిడిఎస్‌యువిద్యార్థి సంఘ నాయకులు రేవు తిరుపతిరావు, బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొలమూరి మోహన్ బాబు, నెల్లి లక్ష్మీపతి, పెనుమాల చిట్టిబాబు, కప్పల శ్రీధర్, బొంతు మణిరాజ్, రవ్వ భూషణం, వైవి.గూటం సాయి, మాకే సిద్ధు, జిత్తుగ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మాల మహానాడు జెఎసి డిమాండ్ చేసింది. రాష్ట్ర కేబినెట్‌లో ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం మండల మాల మహానాడు జెఎసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నుంచినిరసన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి 216పై తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకారులు రాస్తారోకో ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాశి జగపతి మాట్లాడుతూ వర్గీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ గోపాలకృష్ణకు మెమొరాండం అందజేశారు. కార్యక్రమంలో పెయ్యిల పరశు రాముడు, మోకా రామారావు, కాశి జగజీవన్ రామ్, పచ్చిమాల డేనియల్, ఎం.ఆశీర్వాదం, పివి.చక్రవర్తి, చెల్లి మధు, చికురుమిల్లి శ్రీనివాస్, నాతి కుమార్, మాదేటి శ్రీను, జనిపల్లి సత్యనారాయణ, మాలమహానాడు, రిపబ్లికన్ పార్టీ, రిటైర్డ్ ఎస్‌సి ఉద్యోగ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు నిరసన

ఇకెవైసిపై డీలర్లకు అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లా రేషన్ డీలర్లకు ఇకెవైసిపై అవగాహనా సమావేశం బుధవారం జిల్లా పౌర సరఫరాల అధికారి అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల సమగ్ర అమలుకు నూటికి నూరు శాతం ఇకెవైసి పూర్తి చేయాలన్నారు. ఆ విధంగా చేయడం వలన పౌరులు భవిష్యత్తులో ఇబ్బం దులు ఉండవన్నారు. ఈ నెలాఖరులోగా ఇకెవైసి పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆ ప్రకారం ప్రతీ రేషన్ షాపులోను రేషన్ డీలర్లు తమ ఈ పాస్ యంత్రంతో అందుబాటులో ఉంటూ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు డీలర్లు అందుబా టులో ఉంటారన్నారు. మార్చి 20 తేదీ నుండి మార్చి 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.ఇందు నిమిత్తం డీలర్లకు మంగళవారం పూర్తి స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రతి మండలం నుంచి డీలర్ల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి నిరంతరాయంగా పొందేందుకు వీలుగా ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని ఆదేశించారు.ఈ ప్రక్రి యకు సంబంధించి రాష్ట్రం అంతా ఒకే వెబ్ సైట్ కాబట్టీ రాష్ట్రం లో ఎక్కడి వారు అయిన సరే ఇక్కడ ఇకెవైసి చేయించుకోవచ్చునన్నారు. తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచా యతీ కార్యద ర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా గ్రామాల్లో ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి అందరు ఇకెవైసి చేయించుకొనేలాగా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమం లో డీలర్లు పౌరసరఫరాల ఉప తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఇకెవైసి చేయించుకోవాలి...

కాట్రేనికోన: రేషన్ కార్డులో పేరు నమోదైన ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఇకెవైసి ప్రక్రియను చేయించుకోవాలని తహశీల్దార్ పి.సునీల్ కుమార్ పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం విఆర్‌ఒలు, రేషన్ డీలర్లతో ఇకెవైసి ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకెవైసి చేయించుకోకపోతే రేషన్ నిలిచిపోవడంతో పాటు వివిధ రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా లభించే అవకాశం లేదన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఈ ఇకెవైసి చేయించుకోవాలన్నారు. దీని కొరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ షాపుల్లోనూ ఈపాస్ మిషన్ల ద్వారా ఇకెవైసి చేయిస్తారన్నారు. ఇవి కాకుండా మీ సేవ, ఆధార్ కేంద్రాల్లోనూ చేయించుకోవచ్చని సూచించారు. నేటినుండి ఈ నెల కరువు వరకు ఈ ప్రక్రియను వేగవంతం చేయిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఇసుక ర్యాంపులను తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ పి.శ్రీకర్

ప్రజాశక్తి - రావులపాలెం

ఇసుక రవాణా విషయంలో నియమ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్‌డిఒ పి.శ్రీకర్ ఆదేశించారు. బుధవారం మండల పరిధి పొడగట్లపల్లి, ఊబలంకలో గల ఇసుక రీచ్, ర్యాంపులను మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో ఆర్‌డిఒ శ్రీకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లా డుతూ ప్రభుత్వం అందచేస్తున్న ఉచిత ఇసుక రవాణా విషయంలో నియమాలను అతిక్రమి ంచిన చర్యలు తప్పవని అటువంటి సంఘ టనలు జరిగినట్లయితే ఉపేక్షించేది లేదని అన్నారు. కార్యక్రమంలో టాస్కోఫోర్స్ కమిటీ సభ్యులు తహశీల్దార్ బియం. ముక్తేశ్వరరావు, ఎంపిడిఒ ఇ.మహేశ్వ రరావు, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, పోలీసు అధికారులు, కార్యదర్శి శుభాకర్ పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో తల్లిదండ్రులకు శిక్షణ

పాల్గొన్న వికలాంగుల తల్లిదండ్రులు

ప్రజాశక్తి - కొత్తపేట

పారా సంస్థ వారి ఆధ్వర్యంలో, కొత్తపేట భవిత కేంద్రంలో కేర్ గివెర్స్ శిక్షణా కార్యక్రమాన్ని వికలాంగుల కోఆర్డినేటర్ బడుగు మహిమ రావు నిర్వహించారు. ఈ వికలాంగుల పిల్లల తల్లిదండ్రులకు పలు అంశాలపై వారికి మహిమరావు వివరిం చారు. వికలాంగుల తల్లిదండ్రులతో ప్రాక్టీస్ చేయించారు. వికలాంగుల హక్కుల ఆక్టివిస్ట్ బడుగు సుబ్బాయమ్మ రిసోర్స్ పర్సన్‌గా హాజరై వికలాంగుల హక్కులు, సంక్షేమ పథకాల కొరకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఐఇ కోఆర్డినేటర్ ఎంవివి.సత్య నారాయణ పాల్గొని ప్రత్యేక విద్యను పిల్లల అందుకోవడంలో తల్లిదం డ్రులు సహకరిం చాలని అన్నారు. ఎంపిడిఒ పిఎస్.నరేష్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుల విషయంలో సమస్యలను పరిశీలించి పై స్థాయి అధికారులకు ఈ సమస్యలను తెలియపరచడానికి తన వంతు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. డాక్టర్ ఎన్.సంగీత ఫిజియోథెరపీ ఆవశ్యకతను తెలియజేశారు. ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం పారా అడ్మిని స్ట్రేటర్ జి.సింహారాయులు చేతుల మీదుగా పిల్లలకు కావలసిన టిఎల్ఎం కిట్, తుల సీధర్ అనే చిన్నారికి వీల్ ఛైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌పి టీచర్స్, సత్య నారాయణ, వెంకటేశ్వర రావు, కొత్తపేట బ్లాక్ కోఆర్డినేటర్ ఐశయ్య, తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

ఆటో రికార్డులు సక్రమంగా ఉండాలి

డ్రైవర్లతో మాట్లాడుతున్న సిఐ విద్యాసాగర్

ప్రజాశక్తి - ఆలమూరు

ఆటోల నిర్వహణలో డ్రైవర్లు సక్రమంగా రికార్డులను నిర్వహించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ ఆటో డ్రైవర్లకు సూచించారు. మండలంలోని కొత్తూరు సెంటర్లో ఆటో డ్రైవర్లకు బుధవారం ఆయన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటోలో రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లు సక్రమంగా ఉండాలని, సక్రమంగా లేని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్‌లు లేకపోతే తీవ్ర ఇబ్బందులకు గురవుతారని, ఈ విషయాన్ని ఆటో డ్రైవర్ల అంతా ముందుగా గుర్తించి ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఏర్పాటు చేసుకోవాలని విద్యాసాగర్ కోరారు. లారీ, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన కోరారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

దారిద్ర్య రేఖకు దిగవనున్న ఆర్యవైశ్యులకు వారి ఆర్థిక స్థితిగతులను పెంచేందుకు కూటమి ప్రభుత్వం స్వయం ఉపాధి పథకం ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం బుధవారం ఓ ప్రకటన లో కోరారు. 2024-25 సంవత్సరానికి గాను వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు లబ్ధిదారులు ఈనెల 25 వ తేదీలోపు దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు. 21 నుంచి 60 సంవత్సరాల లోపు నిరుద్యోగులు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులతో ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని రామం సూచించారు.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు 40 శాతం నుండి 50 శాతం వరకు సబ్సిడి రుణాలు అందిస్తారన్నారు. జనరిక్ మందుల షాపు పెట్టుకునేందుకు రూ.8 లక్షల వరకు సబ్సిడి పై రుణం అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ రామం కోరారు.

'ఉపాధి' రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అర్హులైన నిరుద్యోగ యువత ఉపాధి రుణాలకు ఈనెల 22వ తేదీలో గా మీసేవ కేంద్రాలు, సచివాలయాల్లో, దరఖాస్తు చేసుకోవాలని బుధవారం ఎంపిడిఒ కె. రత్నకుమారి అన్నారు. ఈ సందర్భంగా బిసి కులాలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన ఆర్య, వైశ్య, రెడ్డి, కమ్మ, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు, కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు బ్యాంకు రుణాలు, రాయితీతో కూడిన ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ తెలిపారు.

కార్టూ'నిజం'



పాలకులు మారినా
తగ్గని యాప్‌ల భారం

నేరాలు ఘోరాలు

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు అమ్మి గుంటలోని రవళి స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన జలకిమజీ(19) మంగళవారం అర్ధరాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో గదిలో ఫ్యాన్‌కి చున్నీతో ఉరివేసుకుని చనిపోయిందన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ ఎన్.నరేంద్ర పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వా సుపత్రికి పంపారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

హత్య కేసులో నేరం రుజువు కావడంతో ధవళేశ్వరం గ్రామానికి చెందిన దాడి గణేష్‌కు జీవిత ఖైదు, రూ.5వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం చెట్టిపల్లికి చెందిన దాడి గణేష్, ధవళేశ్వరం గ్రామానికి చెందిన వరలక్ష్మిని 12 ఏళ్ల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి వారు ధవళేశ్వరంలోని ఎర్రకొండలో కాపురం ఉన్నారు. తరువాత రాజవోలు గ్రామం గాయత్రి నగర్‌కు నివాసాన్ని మార్చారు. అనుమానంతో తన భర్త హింసించాడు. 2019 జనవరి 28వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో గణేష్ మద్యం సేవించి పీటతో భార్య వరలక్ష్మి తలపై దాడి చేశాడు. అనంతరం కూరగాయల చాకుతో గొంతుపై పొడిచి హత్య చేశాడు. అనంతరం బావమరిది కుంచాల శ్రీనుకు ఫోన్ చేసి 'నీ చెల్లిని కొట్టి చంపేశాను, వెళ్లి చూసుకో' అని చెప్పి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.వెంకయ్య ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. అనంతరం సిఐలు ఇ.బాలసౌరి, ఎ.శ్రీను సమగ్ర దర్యాప్తు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడతో జీవిత ఖైదు, రూ.5వేల జరిమానా, జరిమానా కట్టని పక్షంలో అదనంగా మరో రెండు నెలల సాధారణ జైలు విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

మనస్థాపానికి గురై భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

భార్య తనపై కేసులు పెట్టడంతో మనస్థాపానికి గురై పాలంగి గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు కిరణ్‌కుమార్(47) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు పాలంగికి చెందిన ఉండ్రాజవరపు కిరణ్‌కుమార్, విజయవాడకు చెందిన మంజు తో 16 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. వివాహమైన కొన్ని ఏళ్ల తర్వాత ఉద్యోగ నిమిత్తం కిరణ్ కుమార్ సింగపూర్ వెళ్ళాడు. సెలవులపై ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో భార్య, భర్తల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో భార్య మంజు భర్త కిరణ్ కుమార్ పై మూడు కేసులు పెట్టింది. ఈ నేపథ్యంలో ఏడాది క్రితం ఉద్యోగం వదిలేసి, భార్యాభర్తలిరువురు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. దీంతో మనస్థాపానికి గురైన కిరణ్‌కుమార్ మంగళ వారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి ఉండ్రాజవరపు సౌలురాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ కె.రామకృష్ణ కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఈదరపల్లి వద్ద వంతెన నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ జామ్, జాప్యాలు, సమస్యలు పరిష్కరించే దిశగా ఈదరపల్లి వద్ద నూతన వంతెన నిర్మాణం రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో సమావేశమై వంతెనకు ఇరువైపులా ప్రస్తుతం ఉన్న ఆక్రమణలను తొలగించ డానికి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిలమవుతున్న నేపథ్యంలో కనీసం అంబులెన్స్ వెళ్లాలన్నా ఈ వంతెన వద్ద కష్టతరంగా మారిందని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ రద్దీ ఉండటంతో పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి తక్షణమే కలెక్టరేట్ నుంచి రూ. 2 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రగతికి నోచుకోని రహదారులు కూడళ్లు వంతెనలు మూలంగా ట్రాఫిక్ సమస్య జఠిల మవుతోందన్నారు. నూతనంగా ఏర్పడిన అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం పట్టణంలో పురాతనమైన వంతెనలు ఉండడంతో ఈ వంతెనలు జిల్లా కేంద్రం స్థాయి ట్రాఫిక్ రద్దీకి తగ్గట్టుగా లేని దృష్ట్యా వీటిని విస్తరింప చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎన్నో ఏళ్లకాలం క్రితం బ్రిటిష్ వారు నిర్మించిన వంతెనలపైనే ప్రస్తుతం రాకపోకలు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ సమస్య తీవ్రతరమైనదని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ అనేది రోడ్లు పై పెరుగుతున్న వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ జాప్యాల సమస్యలను సూచిస్తుందన్నారు. ఇటీవల జిల్లా కేంద్రం అయిన నేపథ్యంలో ఆ స్థాయికి తగ్గ రాకపోకలకు అనువైన రహదారులు వంతెనలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అధిక పరిమాణంలో వాహనాలు కారణంగా సమస్య ఉత్పన్నం అవుతుందని, వాహన కమ్యూనికేషన్ల డేటా ట్రాన్స్ మిషన్‌ను ఉపయోగించు చుకునే అనుకూల ట్రాఫిక్ సిగ్నల్ నియంత్రణ వ్యూహాల ద్వారా పరిష్కరించడానికి దశల వారీగా చర్యలు

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక ఆర్‌డిఒ కె.మాధవి రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ బి.రాము, జల వనరుల శాఖ డిఇ బి.శ్రీనివాస రావు ట్రాన్స్‌కో ఎస్ఇ ఎస్.రాజబాబు, మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్. రాజు తదితరులతో కమిటీ వేశారు. మీరు ఆక్రమణలను గుర్తించడంతో పాటు ఆక్రమిత స్థలంలో ఉన్న విద్యుత్ స్తంభాలు షాపులను తొలగించడానికి నివేదిక రూపొందించిన ఎడల తదుపరి తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ కె.కాశీవిశ్వేశ్వరరావు, వివిధ శాఖలకు చెందిన ఇంజినీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిఐఎస్‌ఎఫ్ సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక గడి యారపు స్తంభం జంక్షన్ వద్దకు సిఐఎస్ఎఫ్ సైక్లోథాన్ (సైకిల్ ర్యాలీ) బుధవారం సాయంత్రం చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్మీ థీమ్, దేశ భక్తి గీతాలు ప్రదర్శన పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి సైక్లోథాన్ సభ్యులకు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమా లు ఘనంగా నిర్వహించారు. సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కమాండర్ వికె.ప్రభాకర్ మాట్లాడుతూ 'సురక్షిత తీరాలు సంప న్న భారతదేశం" అనే స్ఫూర్తిదాయకమైన అంశమే లక్ష్యంగా తీరప్రాం తాలలో జాతీయ భద్రత గురించి అవగాహన పెంచడంతో పాటుగా మాద కద్రవ్యాలు, ఆయుధాలు పేలుడు,పదార్థాలతో సహా అక్రమ రవాణా వల్ల కలిగే ముప్పులను హైలైట్ చేయ డమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసిస్టెం ట్ కమాండర్ ఏకే సింగ్ మాట్లాడుతూ అంకిత భావం తో కూడిన సైక్లి స్టులు 25 రోజులపాటు 11 రాష్ట్రాలను కవర్ చేస్తూ కఠినమైన ప్రయా ణాన్ని చేపట్టామన్నారు. ఈ యాత్ర మార్చి 7, 2025 న ప్రా రంభమైన ఈ సైక్లోథాన్ ర్యాలీ పశ్చిమ తీరం లోని గుజరాత్లోని లఖ్పత్ నుంచి మార్చి 31, 2025న కన్యాకుమారి లోని స్వామి వివేకానంద స్మారక చిహ్నం వద్ద సైక్లోథాన్ ర్యాలీ ముగుస్తుందన్నారు. అసిస్టెంట్ కమాండర్ ఎస్‌కె సప్తపది మాట్లాడుతూ మార్గమధ్యలో (సిఐఎస్ఎఫ్) బృందాలు, పాఠశాలల విద్యార్థులు ఎన్‌సిసి గ్రూపుల ప్రదర్శనలు సాంస్కృతిక ప్రదర్శనలతో కూడిన బహుళ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్ర మంలో భాగస్వాములు కావాలని (సిఐఎస్ఎఫ్) పౌరులను కోరుతుంద న్నారు. జిల్లా ఎస్‌పి బి. కృష్ణారావు మాట్లాడుతూ సముద్ర మార్గం గుండా ఉగ్రవాదులు భారతదేశంలో ప్రవేశిం చకుండా అడ్డుకుంటారని మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికడతామని, ఆ దిశగా తీర ప్రాంత ప్రజలను అవగాహన పర్చడమే లక్ష్యంగా కేంద్ర పారిశ్రామిక భద్రత దళాల సైకిల్ ర్యాలీని కలకత్తా నుంచి కన్యాకుమారి వరకు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్.రాజు, పోలీస్ సిబ్బంది, సైక్లోథాన్ క మాండర్ సభ్యులు శ్రీనివాస్, శ్రీకర్ లోహియా, మాజీ సైని కులు కటకం పూర్ణ చంద్ర రావు, వీరనారీలు అమ్మన్నమ్మ, వంజరాపు లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

అమలాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సభ్యులు

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఇండియన్ రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వాకలపూడిలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ హోం ఫర్ సీనియర్ సిటిజన్స్‌ను బుధవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వైడి.రామారావు వృద్ధులకు అందిస్తున్న సదుపాయాలు, ఇతర వసతులను కలెక్టర్‌కు వివరించారు. గదులను పరిశీలించి, వృద్ధులతో ముచ్చటించారు. అనంతరం తిమ్మాపురంలోని రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ అంధుల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. అంధ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, కల్పిస్తున్న ఇతర సదుపాయాలను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఎంతో అంకితభావంతో సేవలు అందిస్తుందని కొనియాడారు. సీనియర్ సిటిజన్స్‌కి, అంధ విద్యార్థులకు రెడ్ క్రాస్ సిబ్బంది అమూల్యమైన సేవలను అందిస్తున్నారని కితాబు ఇచ్చారు. అలాగే సాంభమూర్తి నగర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమంకి ప్రత్యామ్నాయ భవనం నిమిత్తం కాకినాడ పట్టణంలోని వివిధ భవనాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ పర్యటనలో జడ్‌పి డిప్యూటీ సిఇఒ రామ్‌గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట, కాజులూరు

పట్టణంలో ఇబిసిలకు చెందిన యువతకు రుణాలు కల్పించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీలోపు ఇడబ్ల్యూఎస్‌కి చెందిన వైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మణ, ఇబిసికి చెందిన కాపు, తెలగ, ఒంటరి, బలిజ సామాజిక వర్గాలకు చెందిన యువత దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు నేరుగా రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, కుల ధృవీకరణ పత్రము, విద్యార్హతలు, పథకం మంజూరుకు కావల్సిన అనుభవ పత్రాలు, మొబైలు ఫోనుతో సమీపంలోని సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాజులూరు మండలంలో ఇడబ్ల్యూఎస్, ఇబిసిలకు చెందిన యువత రాయితీపై ఇచ్చే రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు

ప్రకృతి సంరక్షణే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మానవ మనుగడకు దోహదం చేసే ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ప్రకృతి పరిరక్షణ సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు పిలుపునిచ్చారు. బుధవారం సంఘం సభ్యుడు తాళ్లూరి గొల్లజిరావు కుమారుడు కామేష్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఆశ్రమంలో మొక్కలు నాటారు. ఆశ్రమ విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి మొక్కలు నాటడమే శరణ్యం అన్నారు. భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం తోపాటు వాటిని సంరక్షించడం ప్రధాన బాధ్యత అన్నారు. తమ సంఘం ద్వారా ఇప్పటికీ 300 పైగా మొక్కలు నాటడంతో పాటు తమ సంఘ సభ్యులు ప్రాంతాలవారీగా వాటిని పరిరక్షించే బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి గొల్లాజిరావు, వరుపుల చిట్టిబాబు, గోళ్ళ నాగేశ్వరరావు, ఊర కృష్ణ, తిరగటి వెంకటేశ్వరరావు, వాగు రాజేష్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, సూర్యారావుపాలెం
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు నోటీసు

రిక.నెం.05/2025 తేది.19-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, సూర్యారావుపాలెం గ్రామపంచాయతీకి 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-4-2025 నుండి 31-3-2026 వరకు గల కాలమునకు ఈ దిగువ తెలిపిన సామాగ్రి సప్లయి చేయుటకు మరియు వివిధ సేవలు నిర్వహించుటకు సంబంధించిన సిబ్బంది యొక్క సీలు టెండర్లు ది. 22-03-2025 తేదీన ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 1 గంటకు పంచాయతి కార్యదర్శి వారిచే గాని లేక వారి అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

వ.నెం.	టెండరు వివరం	సంఖ్య	ధరావత్తు
1	పారిశుధ్య సేవలు	4	రూ. 100/-
2	మంచినీటి సరఫరా సేవలు	2	రూ. 100/-
3	వీధి లైట్లు రిపేర్లు చేయుటకు	1	రూ. 100/-
4	వాటర్ వర్క్స్ సామాన్లు		రూ. 100/-
5	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు		రూ. 100/-
6	వీధి లైట్లు విడిభాగాలు మరియు కొత్త సెట్స్		రూ. 100/-
7	స్టేషనరీ సామాన్లు సప్లయి		రూ. 100/-

ఇతర విషయములు కార్యాలయ పని వేళల యందు తెలుసుకోవచ్చును.

సం/- జి.వెంకట రతన్‌కుమార్
పంచాయతి కార్యదర్శి, సూర్యారావుపాలెం

అయినవిల్లి ఎస్ఐగా శాస్త్రి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అయినవిల్లి

హరికోటి శాస్త్రి

స్థానిక పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా హరికోటి శాస్త్రి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ఫిర్యాదు లపై స్పందించి ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

21న కవితల పోటీలు

ప్రజాశక్తి - మండపేట

ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా మార్చి 21 శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక అన్నపూర్ణ హైస్కూల్ నందు కవితల పోటీలు, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంగమం సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు, హోమియో వైద్యులు డాక్టర్ చల్లా రవికుమార్, అభ్యుదయ రచయితల సంఘం కోనసీమ జిల్లా శాఖ అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ, సంగమం సాంస్కృతిక వేదిక మండపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కవిత అంశం హృదయానికి హత్తుకునే ఏదైనా అంశం కావచ్చని కవితలు 25 లైన్లకు మించరాదని కవితలను రాసే యువతను ప్రోత్సహించేందుకు, సాహితీ మిత్రులను సమావేశపరిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. విజేతలను జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరిస్తామన్నారు. వివరాలకు ఫోన్ నంబరు 99 492 84 754 ను సంప్రదించవలసిందిగా వారు తెలియజేశారు. **ఆలమూరు:** ఉగాది సందర్భంగా అంగర లక్ష్మీ కాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ వారి బాలమందిరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉగాది కవితల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు కష్ణశ్రీ, అధ్యక్షులు అంగర శ్రీనివాస్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. బుధవారం వారు సంధిపూడిలో మాట్లాడుతూ విశ్వావసు-విశ్వశాంతి అనే అంశంపై ఈ కవితల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలో పాల్గొని తొలి మూడు స్థానాలలో విజేతలైన కవులు, రచయితలను ఉగాది నాడు సంధిపూడి లో జరిగే ఉగాది ఉత్సవాలలో సత్కరిస్తామన్నారు. మండలానికి చెందిన కవులు తమ కవితలను ఈనెల 27వ తేదీలోగా కింది వాట్సాప్ నెంబరుకు పంపించాలన్నారు. హైస్కూల్ స్థాయి నుంచి ఏ వయసు వారైనా ఈ పోటీలో పాల్గొనవచ్చని అన్నారు. కవిత/పద్యం/గేయం ఈ మూడు ప్రక్రియల్లో విశ్వశాంతి అంశంపై మాత్రమే రాయాలన్నారు. కవితలు 9963163136 అనే నంబర్ కు పంపాలని తెలిపారు.

వెల్‌నెస్ సెంటర్‌కు టివి బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరులో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రానికి బుధవారం గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు టీవీ బహూకరించారు. అలాగే వేసవిలో ఎఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకునే సమయంలో వడదెబ్బ తగలకుండా, ఎండ నుంచి కాపాడుకునేందుకు గాను ఆరోగ్య సిబ్బందికి గొడుగులు పంపిణీ చేశారు. ఈ మేరకు సర్పంచ్ రాంబాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్‌లో బుధవారం ఎన్‌టిఆర్ కాలనీ రాజీవ్ మున్సిపల్ పాఠశాల 8 తరగతి విద్యార్థులకు ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. విద్యుత్ వాహకాలు, బంధకాలు, విద్యుత్ ప్రవాహం వల్ల కలిగే రసాయన ఫలితం, అయస్కాంత ఫలితం, ఎలక్ట్రోస్కోప్ తయారీ, ఎలక్ట్రో ప్లేటింగ్, స్థావర విద్యుత్తు వంటి ప్రయోగాలు విద్యార్థులతో చేయించారు.

నేటి నుంచి అంగన్‌వాడీలకు శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం, గొల్లప్రోలు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నేటి నుంచి 3 రోజులపాటు స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలోని రాజీవ్ మున్సిపల్ పాఠశాలలో అంగన్‌వాడీలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ జి.ఉష తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని పెద్దాపురం, సామర్లకోట పట్టణాలు, రూరల్ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీలకు విడతల వారీగా శిక్షణ ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు. గొల్లప్రోలు మండలంలోనీ వన్నెపూడి జడ్‌పి హైస్కూల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలకు 3 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు సిడిపిఒ దుర్గాదేవి తెలిపారు. నేటి నుంచి 22వ తేదీ వరకూ తరగతులు ఉంటాయని తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాలు మధ్య వయసు ఉన్న అన్ని సామాజిక వర్గాల మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. 45, 60, 90 రోజుల శిక్షణ ఇస్తామని చెప్పారు. ఆసక్తి కలిగిన మహిళలు రేషన్ కార్డ్, కమ్యూనిటీ ధ్రువపత్రం, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్‌తో ఆయా గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ సిబ్బందిని సంప్రదించి ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

21న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి - పిఠాపురం

ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మినీ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థల అధికారులు శ్రీనివాస్, కొండలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నాయని ఆయన తెలిపారు. ఎస్-ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని అన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, మల్లవరం గ్రామానికి చెందిన కరణం గోవిందు S/o. రమణ మల్లవరం గ్రామం నుండి జిరాక్స్ నిమిత్తం గోకవరం వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయాయి. **సర్వే నంబరు 257/1, డాక్యుమెంట్ నెంబర్ 1852 /2002** పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరు తెలుపగలరు.

సెల్: 9441005218

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం కాపురస్తులు **అలజంగి జయ గోపాలరావు గారి కుమారుడు అలజంగి శ్రీకాంత్ గారు** యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **N 0753458**, ది. 09-07-2015వ తేదీన విశాఖపట్నం వారు జారీ చేసిన పాస్‌పోర్టు నేను ది. 03-03-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి కాకినాడ భానుగుడి సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అలజంగి శ్రీకాంత్
S/o. జయ గోపాలరావు, డోర్ నెం. 5-5-10, ఇబ్రహీం వీధి, సూర్యారావుపేట, కాకినాడ అర్బన్ మండలం కాకినాడ జిల్లా, సెల్: 9398031917

ప్రకటన

మా క్లయింటు ప్రస్తుతం కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామ కాపురస్తురాలు తిరుమలరెడ్డి సత్యవేణు, W/o. శ్రీనివాసరావు గారు ది. 19-3-2025వ తేదీన వారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ది. 7-5-2012వ తేదీన మా క్లయింటు అయిన తిరుమలరెడ్డి సత్యవేణ గారు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ పరిధి తరమణిపేట పంచాయతి సర్వే నెం. 432, 435, 438 టు 441, ప్లాట్ నెం. 70 నందు సుమారు 244 చ॥గ॥లు స్థలమును క్రియం పొంది డాక్యుమెంట్ నెం. 1562/14 ప్రకారం సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు సదరు స్థలం మా క్లయింట్ స్వాధీన హక్కుభుక్తంలో ఉంది. గత 5 సం॥లుగా మా క్లయింటు తన తల్లి చనిపోయిన కారణంగా కత్తిపూడి గ్రామంలో వారి పుట్టింటి వద్ద ఉంటుంది. ది. 10-3-2025వ తేదీన పైన తెలిపిన సేల్ డీడ్ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం తన భర్త గారు తీసుకు వెళ్ళుచుండగా డాక్యుమెంట్ మిస్ అయినది. ది. 16-3-2025వ తేదీన అన్నవరం పోలీసు వారికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. సదరు ఆస్తి మా క్లయింటుదని, సదరు దస్తావేజులు పోయాయని యిందుమూలముగా తెలియజేయడమైనది. ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు అందించవలసిందిగా కోరుచున్నాము.

రాజాల చిట్టిబాబు, న్యాయవాది/ నోటరీ
అన్నవరం - అన్నవరం, కాకినాడ జిల్లా
ది.19-3-2025 - సెల్: 9849478433

గ్రామపంచాయతీ కార్యాలయం, వెలగదుర్రు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం.8/2025 తేది.19-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, వెలగదుర్రు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-4-2025 నుండి 31-3-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు పిలవడమైనది. సదరు టెండర్లు ది. 25-03-2025వ తేదీ సాయంత్రం 04.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 04.30 గంటలకు టెండర్లు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారి అధికారం ఇవ్వబడిన మరియొకరిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండరు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరం	సంఖ్య	ధరావత్తు
1	పారిశుధ్య పనుల నిర్వహణ	2 పోస్టులు	ఒక్కొక్కరికి 50/-
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ (పంపు ఆపరేటర్)	1 పోస్టు	ఒక్కొక్కరికి 50/-
3	వీధి దీపములు రిపేరు చేయుటకు	1 పోస్టు	ఒక్కొక్కరికి 50/-
4	బుక్స్, స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట		రూ. 100/-
5	విద్యుత్ విడి భాగములు సరఫరా చేయుట		రూ. 100/-
6	ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట		రూ. 100/-
7	మంచినీటి సరఫరా సామాన్లు సరఫరా చేయుట		రూ. 100/-

సం/- పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, వెలగదుర్రు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, వడ్లూరు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం. 23/2025 తేది.14-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, వడ్లూరు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ క్రింది ఉదహరించిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు పిలవడమైనది. సదరు టెండర్లు ది. 19-3-2025వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకూ టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4.30 లకు టెండర్లు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారి అధికారం ఇవ్వబడిన మరియొకరిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుధ్య నిర్వహణ పనులు చేయుటకు - 5 పోస్టులు (ఇంటింటికి చెత్త సేకరణ/ డ్రైన్ క్లీన్/ సెగ్రేసన్)	ఒక్కొక్కరికి రూ.50/-
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ - 2 పోస్టులు మరియు కార్యాలయ పనులు	ఒక్కొక్కరికి రూ.50/-
3	వీధి దీపములు రిపేరు చేయుటకు లైట్ ఒక్కింటికి రేటు - 1	రూ. 50/-
4	బుక్స్ & స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట	రూ. 100/-
5	విద్యుత్ విడి పరికరములు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
6	ప్రజారోగ్య సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
7	వాటర్ వర్క్స్ సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
8	పారిశుధ్య రిక్షాలు సప్లయి చేయుట 2 రిక్షాలు	రూ. 100/-
9	ఆఫీస్ స్వీపరు పోస్టు - 1	రూ. 50/-

సం/- శ్రీమతి రఘుమండ తేజశ్రీ
సర్పంచ్, గ్రామపంచాయతి, వడ్లూరు
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా

సం/- తిప్పాని రాజ్‌కుమార్
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, వడ్లూరు
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా

IN THE COURT OF HONOURABLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: RAJAMAHENDRAVARAM
O.S NO: 254 /2023

Between:
State Bank of India, RASMECC & SARC, Rajahmundry Rep. by its Manager ***...Plaintiff***
VS
M/S Priya Fancy Stores, Rep. by its proprietrix Kurikuri Krupamma. ***...Defendant***

SUMMONS

To
M/S Priya Fancy Stores Rep. by its proprietrix, Kurikuri Krupamma, D/O Late Srinu, D.NO: 6-354, Mallayyapeta, Sivalayam Street, KATERU RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount Rs 1,47,593/- together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 28-03-2025** for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 266/2024

Between:
Sathi Srinivas Reddy, Son of Satyanarayana Reddy, Hindu, aged 53 years, resident of Door No. 3-59, Devangula Street, Rajanagaram. ***...Plaintiff***
AND
Bandaru Sri Venkata Naga Rajya Lakshmi, D/o. Bandaru Swamiyajulu, Hindu, aged 48 years, resident of Flat No. 103, Sri Shaswatha's Tulips Apartment, Gadalamma Nagar Road, Rajamahendravaram. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి - **కె.భరణికుమార్**
18-3-2025 - అడ్వకేట్, రాజమండ్రి

ప్రకటన

నా క్లయింటు అయిన నాయన శైలజ, W/o. ఎనమరెడ్డి జయవర్ధనరెడ్డి, D/o. లక్ష్మణరెడ్డి, డో.నెం. 80-17-21, కోకా భాస్కరమ్మ నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి డో.నెం. 14-193/1, ఆర్.టి.సి. కాంప్లెక్స్ రోడ్డు, రాజమండ్రి కాపురస్తులు **నారా కనక మహాలక్ష్మి, భర్త: నారా వెంకట సత్యనారాయణ** ఆర్యాపురం అన్నపూర్ణ హైట్స్, డో.నెం.12-21-9, 10 ప్లాట్ నెంబర్లు 101, 102, 103 నెంబర్లు గల ఆస్తిని నా క్లయింటు పై వారి వద్ద నుండి కొనుగోలు చేసియున్నారు. సదరు ఆస్తి నా క్లయింటు IDFC First Bank తిలక్ రోడ్డు, రాజమండ్రి బ్రాంచ్ నందు లోను నిమిత్తం అగ్రిమెంటు వ్రాయించుకొనియున్నారు.

కావున పై ప్లాట్ నెంబర్లు ఆస్తితో ఎవరికైనా తనఖాలు గాని, కోర్టు కేసులు గాని, వారసత్వపు హక్కులు గాని, బ్యాంకు లోనులు గాని మరియు ఏవిధమైన అభ్యంతరములు ఉన్న ఎడల 7 రోజులలో వారి అభ్యంతరములను వ్రాతపూర్వకంగా తగిన ఆధారముల కాపీలతో ఈక్రింది అడ్రస్‌కి తెలియజేయవలెను. గడువు తేదీ తదుపరి వచ్చు అభ్యంతరములు నా క్లయింటును మరియు ఆస్తిని బైండు చేయవని, గడువు తేదీలోపు ఏవిధమైన అభ్యంతరములు రానియెడల నా క్లయింటు పైన తెలిపిన బ్యాంక్ నందు లోను తీసుకొందురని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

__షెడ్యూలు:__ తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి ఆర్యాపురం శేషయ్యమెట్ట వార్డు నెంబరు 9లో ఉన్న అన్నపూర్ణ హైట్స్, డో.నెం. 12-21-9, 10 ప్లాట్ నెంబర్లు 101, 102, 103 నెంబర్లు గల ఆస్తి.

సి.పి.ఆర్.రెడ్డి, అడ్వకేట్
ప్లాట్ నెం.403, ధార్వాడ టవర్స్
రాజమండ్రి - టి.నగర్, రాజమండ్రి
18-3-2025 - సెల్: 9133143939

ప్రకటన

నా క్లయింట్లు అయిన **1. పూడి వెంకట గోపాలకృష్ణ,** S/o. సూర్యచంద్ర రావు, ఇతని భార్య 2. పూడి వెంకట దేవి ప్రసన్న గార్లు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

(లేటు) ఏనుగుల వెంకట సత్యనారాయణ గారి కుమార్తెలు 1. ఏనుగుల రాధిక, 2. ఏనుగుల హారిక మరియు (లేటు) ఏనుగుల దుర్గాప్రసాద్ గారి భార్య 3. ఏనుగుల సుజాత, వీరి కుమార్తె 4. ఏనుగుల నిఖిల, 1, 2, 4 వారల తాతగారు, 3వ వారికి మామగారు అయిన (లేటు) ఏనుగుల అప్పారావు గారు ది. 19-2-1965 దస్తావేజు నెం. 575/1965 గా క్రయం పొందిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వారు జీవిత కాలంలో అనుభవిస్తూ ది. 18-6-1987న కాలం చేసియున్నారని, వారికి వారసులుగా 1, 2 వార్ల తండ్రి గారు ఏనుగుల వెంకట సత్యనారాయణ గారు, 3వ వారి భర్త, 4వ తండ్రి అయిన ఏనుగుల దుర్గాప్రసాద్ గారు ది. 24-12-1999, దస్తావేజు నెం. 2032/1999 గా విభాగం చేసుకున్నారని, వారి అనంతరం పైన తెలిపిన 1 నుంచి 4 వార్లకు షెడ్యూలు దాఖలా ఆస్తి దఖలు పడినదని వారు మా క్లయింట్సుకి అమ్మ వచ్చినారు. కావున సదరు షెడ్యూలు ఆస్తిపై వారి వారసత్వంనకు సంబంధించి ఎవరికయిన అభ్యంతరములు ఉన్న ఎడల ఈరోజు లగాయితు ఒక వారం రోజులలో లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. తరువాత వచ్చే అభ్యంతరాలకు నా క్లయింట్సుకు బైండు కాజాలవు.

__షెడ్యూలు:__ తూ॥గో॥జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారులో చేరి, రాజమండ్రి రూరల్ మండలం, కడియం సబు రిజిస్ట్రారు వారి కార్యాలయం చేరి, బొమ్మూరు గ్రామపంచాయతీ ఏరియా, డో.నెం. 5-169, మూడు అయిటములుగా మొత్తం 541 చ॥గ॥లు.

కె.మల్లేశ్వరరావు
అడ్వకేట్, గోరక్షణపేట
రాజమండ్రి - రాజమండ్రి
19-3-25 - సెల్: 9618064657